సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

97053 47483

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

కరకచెట్టు పోలమాంబకు ప్రత్యేక అలంకరణ



పండ్లు, పూల అలంకరణలో కరకచెట్టు పోలమాంబ అమ్మవారు

ఎంవీపీకాలనీ: వివిధ రకాల పండ్లు, పూలతో ప్రత్యేక అలంకరణలో శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణ మాసం నాలుగో శుక్రవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 14 గ్రామాల ఆరాధ్య దైవం పోలమాంబను ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి మహిళా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని, పెద్ద ఎత్తున పూజాలు చేశారు. పలువురు మహిళలు సామూహిక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ఈవో కె.గాయత్రి తదితరులు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు.

శాకంబరిగా విజయదుర్గాదేవి



కూరగాయల అలంకరణలో విజయదుర్గాదేవి

ఆరిలోవ: హనుమంతవాక దరి విజయదుర్గా కాలనీలోని విజయ దుర్గాదేవి ఆలయంలో ఆఖరి శ్రావణ శుక్రవారం పూజలు మహిళలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు, నిర్వాహకులు వివిధ రకాల కూరగాయ లు, పండ్లతో అమ్మవారిని శాకంబరి దేవిగా అలంకరించారు. ఆనప, టమోటా, దొండ, కాకర, వంకాయలు, క్యారెట్, బొప్పాయి, పుచ్చకాయ, మొక్కజొన్న పొత్తులు, ఏపిల్, దానిమ్మ, పైనాపిల్ తదితర వాటి మాలలతో ముస్తాబు చేశారు.

జూలో ఆర్‌వో ప్లాంట్లు ప్రారంభం



ఆర్వో ప్లాంట్ ప్రారంభిస్తున్న పీసీసీఎఫ్ శ్రీధర్

ఆరిలోవ: జూలో సందర్శకుల కోసం నాలుగు ఆర్వో ప్లాంట్లు అందుబాటులోకి తీసుకువచ్చారు. వీటిని దివీస్ కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా రూ.29.20 లక్షలతో ఇటీవల ఏర్పాటు చేసింది. వాటిని శుక్రవారం పీసీసీఎఫ్ ఎస్.ఎస్.శ్రీధర్, అటవీ శాఖ అధికారులు, దివీస్ కంపెనీ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూ పార్కుకు వచ్చే సందర్శకులకు శుద్ధి చేసిన తాగు నీరు అందించాలనే ఆలోచనతో దివీస్ కంపెనీ ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సీసీఎఫ్ శ్రీకంఠనాథ రెడ్డి, జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా, డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ జి.మంగమ్మ, అసిస్టెంట్ క్యూరేటర్లు గోపి, గోపాలరావు, దివీస్ కంపెనీ జనరల్ మేనేజర్ వై.ఎస్ కోటేశ్వరరావు, మేనేజర్ డి.సురేష్‌కుమార్, ప్రతినిధులు లైజెన్ కన్సల్టెంట్ వరహాల రెడ్డి, జై సిబ్బంది పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE II ADDL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.P.41/2024

Between:
Smt Komaravolu Suneetha
And:
Smt Thotadi Chandra Kala &13 others
To The Respondents:-
1. **Smt Thotadi Chandra Kala,** Ph.no 9154022454, G.F-1, D. No. 6-76/2, Deekshita Towers, Chandrampalem, Madhurawada, Visakhapatnam-530041.
2. **Smt Lankalapalli Jaya,** Ph. No. 9490042900,, D.No. 6-28, Chandrampalem, Madhurawada, Visakhapatnam-530041.
3. **Sri Pothina Tata Rao,** No.998552627, D.No. 6-18, Chandrampalem,Madhurawada, Visakhapatnam-530041.
4. **Sri Kona Sreenavasa Rao,** Ph No. 9985526270, MIG-245, APHB Colony, P.M. Palem, Madhurawada, Visakhapatnam-530048.
5. **Sri Seethamsetty Radhakrishna,** Ph.No 9440410165, D. No. 49-58-8, Flat No.8, Harsha Apartments, B.S Layout, Visakhapatnam-530017.
6. **Sri Jagarapu Siva Kumar,** Ph.No. 9703416143, Alliance Institute, Near Krishna College,Maddilapalem, Visakhapatnam - 530013.
7. **Smt Md Razia,** Ph. No.8639339278, D. No. 16-312/3, SKML Nagar, Arilova,Visakhapatnam-530040.
8. **Sri Khamma Umamaheswara Rao,** Sc No 118,behind iskon temple Ph.No. 9542906797, Sagarnagar, Visakhapatnam-530045.
9. **Smt Kodukula Kalavathi,** Ph.No. 9182042954, HIG-II /148, sagar nagar Visakhapatnam-530045.
10. **Sri Kosaraju Suman Krishna,** Ph No. 7989798180, Sc 118, behind iskon temple, Sagarnagar, Visakhapatnam-530045.
11. **Sri N.V.S Kamal Kumar Robbi,** C/o Sudha, Ph.No. 8867678826, Flat No. 302, Potluri My Homes, Sagarnagar, Near More Store, Visakhapatnam-530045.
12. **Smt Puspala Silpa,** Hindu, Ph. No : 8186836579, Flat No.502, Ravi Heights, Chandrampalem,Madhurawada, Visakhapatnam - 530041.
13. **Smt Dasari Pavani,** Ph. No. 8125111437, Flat No. 403, Revathi Towers, Railway New Colony, Visakhapatnam-530016.
14. **Sri Ch. Chandramouli,** ph.No. 9618873055, D. No. 43-11-54/B, 1st Floor, railway new colony visakhapatnam -530016

GENERAL PUBLICATION

The petitioner i.e Smt. Komaravolu Suneetha, Hindu, Aged 45 years, (Aadhar No: 4486 4695 7827, Mobile No. 8074347217,, Resident of Madhurawada,Visakhapatnam-530041, presently resident of Door No.53-2-22, Maddilapalem, Visakhapatnam-530017.filed the above I.P.41/2024 against the above mentioned respondents before the Honourable Court II ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM to Declare the petitioner as insolvent, to discharge the petitioner from debts, to grant such other relief or reliefs as the Honourable Court might deem fit and proper in circumstances of the court and the same is posted to 04-09-2024 for

T. Jeevan, Advocate
G.F-1, Door No.53-2-22, 65-1
Sri Raja Rajeswari Residency, Beside R.T.C. Bus Complex, Rajaveedi, Maddilapalem, Visakhapatnam-530013.

చిట్టి చేతుల్లో మట్టి వినాయకులు



మట్టి గణపతి ప్రతిమతో కాలేజీ విద్యార్థిని



వెంకోజీపాలెం పాఠశాలలో ఎకో వైజాగ్ ముద్దు.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వద్దంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

- పర్యావరణ హితానికి విద్యార్థుల కృషి అమోఘం
- ఎకో వైజాగ్‌కు మద్దతుగా మట్టి ప్రతిమల తయారీ

మద్దిలపాలెం: 'పర్యావరణ హితంగా జీవిద్దాం.. సుందర విశాఖను ఎకో వైజాగ్‌గా తీర్చిదిద్దుదాం' అని అంటూ పాఠశాలల విద్యార్థులు పిలుపునిచ్చారు. వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో చిట్టి చేతులతో మట్టి గణపతి ప్రతిమలు తయారు చేసి శభాష్ అనిపించుకున్నారు. గ్రీన్ క్లైమేట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మద్దిలపాలెంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో విద్యార్థులు మట్టి ప్రతిమల తయారీకి పూనుకున్నారు. మట్టి ప్రతిమలను పూజిద్దాం.. ఎకో వైజాగ్‌ను జయప్రదం చేయద్దాం అంటూ తయారు చేసిన మట్టి వినాయక ప్రతిమలు, ప్లకార్డులతో ప్రదర్శన చేసి అందరినీ ఆకట్టుకున్నారు. వెంకోజీపాలెం జీవీఎంసీ పాఠశాలలో విద్యార్థులు పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను పూజించాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.

ప్రతిమల తయారీపై శిక్షణ

మట్టి వినాయక ప్రతిమల తయారీపై విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి గ్రీన్ క్లైమేట్ ఎన్‌జీవో శ్రీకారం చుట్టింది. 20 విద్యా సంస్థల్లో మట్టి విగ్రహాల తయారీపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. విద్యార్థులతో మట్టి ప్రతిమ తయారీలో మెలకువలు నేర్పిస్తున్నారు. అనంతరం మట్టి గణపతి విగ్రహాలను తయారు చేయిస్తున్నారు.



మద్దిలపాలెం స్కూల్‌లో మట్టి వినాయక ప్రతిమలు తయారు చేస్తున్న విద్యార్థులు

రసాయన రంగులు వద్దు

విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ అనే విషతుల్యమైన రసాయనిక రంగుల వాడకం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. అటువంటి రంగుల్లో జిప్సం, సల్ఫర్, పాస్ఫరస్, మెగ్నీషియం వంటి సమస్త జీవరాశులకు నష్టం చేసే రసాయనాలున్నాయి. అలాంటి వాటితో తయారు చేసిన ప్రతిమలు వాడవద్దని, పర్యావరణ హితానికి దోహదపడే మట్టి వినాయక ప్రతిమలే ముద్దు అనే నినాదంతో బడి ఈడు పిల్లల్లో గ్రీన్ క్లైమేట్ వ్యవస్థాపక కార్యదర్శి రత్నం, బృంద సభ్యులు జె.వి.రవితేజ, ఐ.కృష్ణకుమారి, జె.రాజేశ్వరి, జి.విమల చైతన్యం తీసుకొస్తున్నారు.

జీవీఎంసీ కమిషనర్ సూచనలతో శ్రీకారం



జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్ సూచనలతో మట్టి వినాయక ప్రతిమల తయారీకి పూనుకున్నాం. నగరంలో ఎంపిక చేసిన 20 పాఠశాలల్లో ప్రతిమల తయారీపై శిక్షణ ఇస్తున్నాం. పర్యావరణ పరిరక్షణలో బడి ఈడు పిల్లలను భాగస్వాములు చేస్తున్నాం. వినాయక చవితి నాడు వాడే 21 పత్రులు, వాటి ఉపయోగాల గురించి వివరిస్తున్నాం. వాటిని ఇంటి పెరట్లో పెంచాలని సూచిస్తున్నాం.

– జనపరెడ్డి రత్నం, గ్రీన్ క్లైమేట్ వ్యవస్థాపక కార్యదర్శి

తడి, పొడి చెత్తపై అవగాహన



12వ వార్డు సాలిపేటలో స్థానికులకు అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ రోహిణి

ఆరిలోవ: జీవీఎంసీ 12, 13 వార్డుల్లో శుక్రవారం పారిశుధ్య విభాగం అధికారులు ఫ్రైడే–డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. 12వ వార్డు కొండవాలు ప్రాంతం సాలిపేటలో కార్పొరేటర్ అక్కరమాని రోహిణి శానిటరీ, మలేరియా సిబ్బంది, సచివాలయం సిబ్బందితో కలసి ర్యాలీ చేపట్టారు. ఖాళీ కొబ్బరి బొండాలు, ఖాళీ టైర్లు, డబ్బాలు ప్రదర్శించారు. వాటిలో వర్షం నీరు ఉండకుండా ఎలా జాగ్రతలు తీసుకోవాలో వివరించారు. చెత్తను ఇళ్లలో నిల్వ ఉంచకూడదని, ఇంట్లోనే తడి, పొడి చెత్త వేరు చేయాలని కార్పొరేటర్ ప్రజలకు సూచించారు. దోమల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరం

13వ వార్డు రామకృష్ణాపురంలో కార్పొరేటర్ కెల్ల సునీత, శానిటరీ, మలేరియా విభాగాలు, సచివాలయం సిబ్బంది స్థానికులకు డ్రైడే–ఫ్రైడేపై అవగాహన కల్పించారు. నీటి తొట్టెలు, ఖాళీ కొబ్బరి బొండాలు, ఖాళీ టైర్లలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు సూచించారు. తడి, పొడి చెత్త వేరు చేయాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావు, మలేరియా విభాగం సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం మనందరి బాధ్యత



శ్రీకృష్ణాపురం గురుకులంలో కొబ్బరి మొక్క నాటుతున్న సమన్వయాధికారి రూపావతి



జూలో ప్రతిజ్ఞ చేస్తున్న అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఉమాదేవి, సిబ్బంది



కృష్ణా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన అధ్యాపక బృందం

ఆరిలోవ: ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకులాల విశాఖపట్నం, అనకాపల్లి సమన్వయాధికారి ఎస్.రూపావతి పిలుపునిచ్చారు. ఆరిలోవ ప్రాంతంలో పలు చోట్ల శుక్రవారం వనం–మనం కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. శ్రీకృష్ణాపురం గురుకులం ఆవరణలో కొబ్బరి, జామ, బొప్పాయి, దానిమ్మ, మునగ తదితర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రూపావతి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా పచ్చదనం అవసరమన్నారు. అనంతరం గురుకుల విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులంతా పర్యావరణాన్ని పరిరక్షిస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ రత్నవల్లి, వైస్ ప్రిన్సిపాల్ రమేష్, ఎస్ఎంఎస్ కమిటీ చైర్మన్ గంగరాజు పాల్గొన్నారు.

- 9వ వార్డు విశాలాక్షినగర్‌లో పలు చోట్ల జీవీఎంసీ జోన్–2 అధికారులు మొక్కలు నాటారు. అడిషనల్ కమిషనర్ రమణమూర్తి, జోనల్ కమిషనర్ శైలజావల్లి, ఏఎంహెచ్‌వో డాక్టర్ కిశోర్, ఈఈ శాంతిరాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.
- 12వ వార్డు మయూర్ నగర్ పార్కులో శానిటరీ సిబ్బంది, స్థానిక టీడీపీ నాయకులు వివిధ రకాల మొక్కలు నాటారు.

జూలో ర్యాలీ

ఇందిరాగాంధీ జూ పార్కులో వన మహోత్సవం సందర్భంగా అధికారులు, సిబ్బంది ర్యాలీ చేపట్టారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. జూలో పలు ఎన్‌క్లోజర్లలో మర్రి, రావి తదితర రకాల మొక్కలు నాటారు. కార్యక్రమంలో క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఇ.ఉమాదేవి, సెక్షన్ ఆఫీసర్లు రాజేష్, భారతి, టెక్నికల్ ఆఫీసర్ రామచంద్ర నెహ్రూ, సీనియర్ అసిస్టెంట్ కె.సన్యాసినాయుడు, ఈవో దివ్య, యానిమల్ కీపర్లు పాల్గొన్నారు.

కృష్ణా కాలేజీలో వన మహోత్సవం

మద్దిలపాలెం: వన మహోత్సవం సందర్భంగా మద్దిలపాలెం డాక్టర్ వి.ఎస్.కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జయ, హరిత కృష్ణ ఎకో క్లబ్ కో ఆర్డినేటర్ పద్మావతి, పి.స్వామినాయుడు, పుష్పలత, చంద్రమౌళి, ఉమామహేశ్వరరావు, శ్యాముల్ డేవిడ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రవాణా ఉద్యోగుల నిరసన



మద్దిలపాలెం డిపో వద్ద ఎన్ఎంయూఏ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

మద్దిలపాలెం: తమకు ఇవ్వాల్సిన అలవెన్స్‌ను నిలిపివేసిన ఖజానా శాఖ తీరుకు నిరసనగా ప్రజా రవాణా శాఖ ఉద్యోగులు ఆందోళనకు దిగారు. నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్(ఎన్ఎంయూఏ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మద్దిలపాలెం డిపో వద్ద నిరసన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో మద్దిలపాలెం డిపో వద్ద ఉద్యోగులు భారీ స్థాయిలో హాజరై ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి ఆర్.వి.వి.మోహన్ మాట్లాడుతూ ట్రెజరీ వారి నిర్లక్ష్య వైఖరిని దుయ్యబట్టారు. పెండింగ్ బకాయిలన్నీ తక్షణమే చెల్లించాలన్నారు. రిటైరైన వారి గ్రాడ్యుటీ, సెలవుల బకాయిలు, ఉద్యోగుల ఆర్జిత సెలవుల బకాయిలు చెల్లించాలని, మెడికల్ బిల్లుల రీయింబర్స్‌మెంట్ చేయాలని తదితర డిమాండ్లు చేశారు. డిపో కార్యదర్శి పాలపర్తి చిన్నా, అధ్యక్షులు ఎం.ఇ.రావు, చిట్టిబాబు, సిహెచ్.ఎస్.రాజు, డిపో కమిటీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా ఉద్యోగులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వర్షం పడుతున్నా లెక్కచేయకుండా నిరసన తెలిపారు.

డ్రైడేతో దోమల నిర్మూలన

మద్దిలపాలెం: డ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్ర, మంగళవారాల్లో ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు తొలగిస్తేనే దోమలను ఉత్పత్తిని నివారించగలమని జిల్లా మలేరియా విభాగం సూపర్‌వైజర్ వై.ఎస్.రత్నం అన్నారు. 23వ వార్డు చైతన్యనగర్ కాలనీలో శుక్రవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను గుర్తించి వాటిని జీవీఎంసీ యాంటీ లార్వా ఆపరేషన్ సిబ్బందితో కలిసి తొలగించారు.

శివాజీపాలెంలో అన్నదానం



అన్నప్రసాదం వడ్డిస్తున్న పీతల గోవింద్

బీచ్‌రోడ్డు: జీవీఎంసీ 22వ వార్డు శివాజీపాలెంలో శుక్రవారం శ్రీకృష్ణ సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నసంతర్పణ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు పీతల గోవింద్ భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. శ్రీకృష్ణ సేవా సంఘం అధ్యక్షుడు అప్పన్న మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వరుస దొంగతనాలకు పాల్పడిన యువకుడి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాసరావు

ఎంవీపీకాలనీ: నగరంలోని వివిధ ప్రాంతాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న గురువిల్లి అప్పలనాయుడు అలియాస్ సాయి అనే యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన ఓ దొంగతనంపై సంతోష్‌కుమార్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ద్వారకా క్రైం సీఐ సిహెచ్.శ్రీనివాసరావు నేతృత్వంలో చేపట్టిన దర్యాప్తు మేరకు నిందితుడిని పట్టుకున్నారు. ఎంవీపీ కాలనీ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను సీఐ శ్రీనివాసరావు వెల్లడించారు.

ఆరిలోవలోని ఓ షాపు తాళాలు పగులగొట్టి, క్యాష్ కౌంటర్ తెరిచి రూ.9,000 దొంగతనం జరిగినట్లు ఈ నెల 22 వచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుపగా సాయి అనే యువకుడు ఈ చోరీకి పాల్పడినట్లు తేలిందన్నారు. ఈ దర్యాప్తులో సాయి నగరంలో చేసిన పలు వరుస దొంగతనాలు కూడా బయటపడ్డాయి. ఈ ఏడాది మార్చిలో సీతంపేటలో మధ్యాహ్నం వేళ మూసి ఉన్న నెట్ షాపు డోర్స్ ఓపెన్ చేసి రూ.9,400, మేలో ఎంవీపీ కాలనీలోని గాడ్జెట్ షాపులోకి దూరి రూ.6000, ఈ నెల తొలివారంలో గాజువాక కణితి రోడ్డులోని అల్యూమినియం విక్రయం షాపులో రూ.60 వేలు, ఈ నెల 20న అదే రోడ్డులోని మరో షాపులో రూ.25,000, ఈ నెల 26న ఆరిలోవలోని ఓ సిమెంట్ విక్రయ దుకాణంలో మరో రూ.30 వేలు దొంగిలించినట్లు సీఐ తెలిపారు. ఆయా షాపుల్లో సీసీ టీవీ ఫుటేజ్ తోపాటు బాధితుల వాంగ్మూలం ఆధారంగా ఆరిలోవ స్టేషన్‌లో కేసు నమోదు చేసి సాయిని అరెస్ట్ చేయడంతోపాటు కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించామన్నారు. దొంగతనాలకు సంబంధించి సాయి నుంచి కొంత నగదుతోపాటు చోరీల సమయంలో వినియోగించిన 250 సీసీ డొమినార్ ద్విచక్ర వాహనం, స్క్రూ డ్రైవర్, నకిలీ కీస్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. సమావేశంలో ఆరిలోవ క్రైం ఎస్ఐ ఎ.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ పూర్తయింది.. రిలీవ్ చేయండి

- ఏఎన్ఎంల డిమాండ్



వైద్య ఆరోగ్య శాఖ ఆర్డీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏఎన్ఎంలు

మహారాణిపేట: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రాంతీయ కార్యాలయం పరిధిలో రెండేళ్ల శిక్షణ పూర్తి చేసుకున్న తమను రిలీవ్ చేసి.. పనిచేసే ప్రాంతాలకు తిరిగి పంపాలని ఏఎన్ఎంలు డిమాండ్ చేశారు. రేసపువానిపాలెం వైద్య ఆరోగ్య శాఖ ప్రాంతీయ కార్యాలయం ఎదుట శుక్రవారం ఏఎన్ఎంలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు ఏఎన్ఎంలు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో రెండేళ్ల పాటు శిక్షణ పూర్తి చేశామని చెప్పారు. రెండేళ్ల కాలంలో మొదటి సంవత్సరం, రెండో సంవత్సరంగా విభజించి పరీక్షలు పూర్తి చేసి సర్టిఫికెట్లు ఇచ్చారని, ఇంకా తమను ఇక్కడ కొనసాగించడం అన్యాయమన్నారు. మార్చి నుంచి శిక్షణ పేరిట నెలనెలా పొడిగిస్తున్నారని.. ఇంకా పొడిగిస్తారో, రిలీవ్ చేస్తారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. సుదూర ప్రాంతాల నుంచి ప్రయాణాలు చేయలేక, ఉద్యోగం వదులు కోలేక, కుటుంబ సభ్యులకు దూరం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. శారీరక, మానసిక సమస్యలను ఎదుర్కొంటూ ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తున్నామని చెప్పారు. తమ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రిలీవ్ చేయాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వైద్య ఆరోగ్య శాఖ ఆర్డీకి సమర్పించారు.

ఏపీ ఫైర్ సర్వీసెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా బాలకృష్ణ



పి.బాలకృష్ణ

ఎంవీపీకాలనీ: ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నగరానికి చెందిన లీడింగ్ ఫైర్‌మ్యాన్ పి.బాలకృష్ణ ఎంపికయ్యారు. ఇటీవల అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో గుంటూరు రెవెన్యూ కల్యాణ మండపంలో ఈ ఎంపికలు జరిగినట్లు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. 23 కార్యవర్గ పదవులకు 46 నామినేషన్లు రావడంతో బ్యాలెట్ విధానంలో ఎంపికలు నిర్వహించినట్లు చెప్పారు. 11 రౌండ్ల లెక్కింపులో 194 ఓట్లు సాధించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికైనట్లు పేర్కొన్నారు. తనతోపాటు విశాఖ నుంచి అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పరవాడ గోవింద్ 196 ఓట్లతో ఎంపికైనట్లు బాలకృష్ణ తెలిపారు.





ఏయూ అంతర్జాతీయ హాస్టల్ చీఫ్ వార్డెన్‌గా యుగంధర్

విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యార్థుల హాస్టల్ చీఫ్ వార్డెన్‌గా, అంతర్జాతీయ విద్యార్థుల అసోసియేట్ డీన్‌గా కెమికల్ ఇంజినీరింగ్ విభాగ ఆచార్యుడు ఎస్.ఎం.యుగంధర్ నియమితులయ్యారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు నుంచి శుక్రవారం ఉత్తర్వులు అందుకున్నారు. అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య పెంపు దిశగా కృషి చేయాలని, అలాగే వారికి మెరుగైన వసతి కల్పించాలని సూచించారు. అనంతరం యుగంధర్ తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్‌ను పలువురు విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఉర్రూతలూగించిన మైకేల్ జాక్సన్ పాటలు

- ధ్వని అనుకరణతో ఆకట్టుకున్న డీటీఎస్ రమేష్



మైకేల్ జాక్సన్ పాటకు నోటితో సంగీతం అందిస్తున్న డీటీఎస్ రమేష్

మద్దిలపాలెం: ప్రసిద్ధ పాప్ కింగ్ మైకేల్ జాక్సన్ జయంతి వేడుకలను శుక్రవారం మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిమిక్రీ కళాకారుడు రమేష్‌కుమార్ (డీటీఎస్ రమేష్) తన గాత్రంతో నోటి ద్వారా మైకేల్ జాక్సన్ పాటలకు సంగీతాన్ని సమకూర్చిన ప్రదర్శనతో ఆహుతులను ఆకట్టుకున్నారు. ఎంజే సూపర్ హిట్ సాంగ్స్‌కు నోటితో సంగీతాన్ని ఇస్తూ ప్రేక్షకులను ఉర్రూతలూగించా రు. సుమారు 15 పాటలకు రమేష్ ధ్వని అనుకరణతో మ్యూజిక్ హోరెత్తించా రు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, ఖాన్‌లు ప్రసంగిస్తూ మైకేల్ జాక్సన్ పాటలకు నోటి ద్వారా సంగీతం సమకూర్చడం అద్భుత ప్రక్రియ అన్నారు. రమేష్ ప్రతిభ నలుదిశలా తెలియాలని ఆకాంక్షించారు. డీటీఎస్ రమేష్ మాట్లాడుతూ నోటి ద్వారా సంగీత ధ్వని అనుకరణతో జరిగే ఈ ప్రక్రియకు పలు ప్రదర్శనల్లో విశేష ఆదరణ దక్కిందన్నారు. కార్యక్రమంలో విజయ్ నిర్మాణ్ కంపెనీ అధినేత విజయ్‌కుమార్, చెన్నా తిరుమలరావు, బాదంగీర్ సాయి, రిటైర్డ్ పోలీస్ అధికారి మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

